
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 235 | బుధవారం 15-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ

# కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క




ఖమ్మం, సామాజిక తెలంగాణ

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి

-మిగతా 2 లో



## 543 నుండి 850కి పెరగనున్న

# ఎంపీ స్థానాలు!

- పార్లమెంట్‌లో మహిళలకు 273 సీట్లు ఖాయం?
- ఏప్రిల్ 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు.
- నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం ముసాయిదా సిద్ధం.

న్యూఢిల్లీ

పార్లమెంట్‌లో లోక్‌సభ సీట్ల పెంపుపై కేంద్రం తాజా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని ప్రకారం లోక్‌సభ సీట్లు 543 నుంచి 850కి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు తగిన డ్రాఫ్ట్ కాపీని రూపొందించిన కేంద్రం పార్లమెంట్‌లోని పార్టీలకు, ఎంపీలకు అందజేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో మూడు రోజులపాటు ఈ సమావేశాలు జరుగుతాయి.కేంద్ర ప్రతిపాదనల ప్రకారం.. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 ఎంపీ సీట్లు 850కి పెరుగుతాయి. ఇందులో రాష్ట్రాల్లో 815 స్థానాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కూడా

-మిగతా 2 లో

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



ఖమ్మం సామాజిక తెలంగాణ

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని

-మిగతా 2 లో

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ


తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని,

-మిగతా 2 లో

## ప్రపంచం ముందు పాక్ పరువు బజారున

- ఇరాన్-అమెరికా చర్చలు జరిగిన హోటల్ బిల్లు కూడా చెల్లించలేని పాకిస్తాన్!
- హోటల్ నోటీసులతో అసలు రంగు బయటపడింది. ట్రంప్ ప్రశంసలు కురిపించిన వేళ..
- అప్పుల ఊబిలో షెహబాజ్ ప్రభుత్వం.

2





## బీహార్ సీఎం పదవికి నితీశ్

# రాజీనామా

- కొత్త సీఎంగా బీజేపీకి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్

పాట్నా

బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్లు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్లు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు.

-మిగతా 2 లో

## దేశానికి గాంధీ, అంబేద్కర్

# రెండు కళ్లు

### బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సామాజిక తెలంగాణ

:దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు.


-మిగతా 2 లో






## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

- ఉదయం 10.31గంటలకు విడుదల
- ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడి




అమరావతి సామాజిక తెలంగాణ

ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

-మిగతా 2 లో

## మోడీకి ట్రంప్ ఫోన్ కాల్..



2 లో




## తమిళనాడు బీజేపీ ఎన్నికల

# మేనిఫెస్టో విడుదల

- మహిళలకు ఉచిత సిలిండర్, నెలకు రూ.2,000
- చిన్న తరహా, కుటీర పరిశ్రమలకు వడ్డీ లేకుండా రూ.50,00,000 వరకు రుణాలు
- రైతులకు అదనంగా రూ.3,000 ఆర్థిక సాయం
- జల్లికట్టులో పాల్గొనే ఎద్దుల్ని పెంచేవారికి ప్రతినెలా రూ.2,000 ఆర్థిక సాయం
- జల్లికట్టులో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం

న్యూఢిల్లీ

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. చెన్నైలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఈ మేనిఫెస్టో విడుదల చేశారు. మంగళవారం తమిళ నూతన సంవత్సరం కావడం విశేషం. ఈ సందర్భంగా పార్ట మేనిఫెస్టో విడుదల చేయడం మంచి పరిణామం అని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, బీజేపీ నేతలు కే అన్నామలై, తమిళిసై సౌందరరాజన్ వంటి కీలక నేతలు పాల్గొన్నారు.ఇక, ప్రజలకు అనేక ఉచిత పథకాల్ని బీజేపీ ప్రకటించింది.

-మిగతా 2 లో

## అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన పల్లె గోపాల్ గౌడ్

ఆదిభట్ల/ ఇబ్రహీంపట్నం/ సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 14

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె గోపాల్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినా అంబేద్కర్ బాటన ప్రతి ఒక్కరూ అనుసరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



## భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర ఆజాద్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### రాష్ట్ర కార్యాలయం నుండి ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున బైకు ర్యాలీ

సామాజిక తెలంగాణ ఎల్బీనగర్ ఏప్రిల్ 14

భీమ్ ఆర్మీ తెలంగాణ ఆజాద్ సమాజ్ పార్టీ ,రాష్ట్ర కార్యాలయం లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు కొంగరి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపబడ్డాయి ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యాలయం శక్తి నగర్ నుండి నందనవనం వరకు కర్మన్ఘాట్ మెయిన్ రోడ్డు గుండా ఎల్బీనగర్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ



-మిగతా 2 లో

# బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

మొదటి తరువాయి

ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

## తమిళనాడు బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

మొదటి తరువాయి

సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం వంటి అంశాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ మేనిఫెస్టో రూపొందించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. మేనిఫెస్టోలోని కీలక హామీలివి. మహిళలకు ప్రతి నెలా రూ.2,000 ఆర్థికసాయం, ప్రతి కుటుంబానికి ఏటా రూ.10,000 ఆర్థిక సాయం, ఉచిత గ్యాస్ సిలిండర్, జీరో ఎఫ్ఐఆర్ రిపోర్టింగ్ సిస్టమ్ అమలు, క్రూరమైన నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, బస్సులు, స్కూళ్లు, యూనివర్సిటీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, అర్హులైన మహిళలు ఈ స్కూటర్లు కొనుక్కునేందుకు రూ.25,000 ఆర్థిక సాయం, స్వయం సహాయక గ్రూపులకు, చిన్న తరహా, కుటీర పరిశ్రమలకు వడ్డీ లేకుండా రూ.50,00,000 వరకు రుణాలు, రైతులకు అదనంగా రూ.3,000 ఆర్థిక సాయం, జల్లికట్టులో పాల్గొనే ఎద్దుల్ని పెంచేవారికి ప్రతినెలా రూ.2,000 ఆర్థిక సాయం, జల్లికట్టులో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం, మహిళల పేరు మీద ఇల్లు కొంటే మూడు శాతం తక్కువ స్టాంప్ డ్యూటీ విధింపు వంటివి ఉన్నాయి. తమిళనాడులో ఈ నెల 23 అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ 234 అసెంబ్లీ సీట్లున్నాయి. 5.67 కోట్ల మంది ఓటర్లున్నారు. 44 ఎస్సీ సీట్లు, 2 ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు. మే 4న ఫలితాలు వెలువడుతాయి. డీఎంకే, ఏఐఏడీఎంకే, టీవీకే, బీజేపీ, కాంగ్రెస్ ప్రధాన పార్టీలుగా పోటీ చేస్తున్నాయి.

## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటి తరువాయి

మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

**-ఇకనుంచి భారీగా జరిమానా విధింపు**

**-నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన**

న్యూఢిల్లీ



జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్గి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷-లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## 543 నుండి 850కి పెరగనున్న ఎంపీ స్థానాలు!

మొదటి తరువాయి

పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. ప్రస్తుతం నారి శక్తి వందన్ అభినియం పేరుతో ఈ బిల్లును ప్రవేశపెట్టబోతుంది కేంద్రం. 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ప్రస్తుతానికి మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తారు. దీని ప్రకారం మహిళలకు పార్లమెంట్‌లో 273 సీట్లు వచ్చే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లును, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని కేంద్రం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఈ రెండింటిని 2029 లోక్‌సభ ఎన్నికల్లో అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ఒక కమిటీని నిర్ణయిస్తుంది. ఈ కమిటీయే మహిళలకు సీట్లు కేటాయిస్తుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలైతే పార్లమెంట్‌తోపాటు రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు సీట్లు పెరుగుతాయి. ఈ బిల్లులు అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 55, ఆర్టికల్ 81లను సవరించాలి. ఇది 131వ రాజ్యాంగ సవరణ అవుతుంది.

## భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర ఆజాద్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మొదటి తరువాయి



ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలు ఆజాద్ సమాజ్ పార్టీ తరఫున నిర్వహిస్తున్నామని సమాజానికి అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ అతను రాసిన రాజ్యాంగం విలువలను మరియు అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాలను సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాటలో నడవాలని అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొంగరి అశోక్, మరియు ఉపాధ్యక్షులు ఆర్టీసీ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ,రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ ,కార్మిక విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కొంగరి రాజు, యూత్ ప్రధాన కార్యదర్శి కె మల్లేష్, స్టేట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంతరావు ,మరియు భీమార్మీ టీం సభ్యులు కకునూరి చంద్రశేఖర్ గౌడ్, ఆందోజు రాఘవాచారి ,రంజిత్ కుమార్ యాదవ్, రాపటి వెంకటేశ్వర్లు గౌడ్ ,లక్ష్మణ్, దయ్యాల వెంకటేష్, శశి కుమార్ పవన్, సాయి ప్రశాంత్, వాసు, శివకుమార్, మరియు బీమా ఆర్మీ తెలంగాణ సభ్యులు యూత్ అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ బైకు ర్యాలీలో పాల్గొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

మొదటి తరువాయి

బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని

తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల



నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# మోడీకి ట్రంప్ ఫోన్ కాల్..

**-హర్మూజ్ జలసంధి, ద్వైపాక్షిక సంబంధాలపై సంభాషణ..!**

న్యూఢిల్లీ



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను నిలువరించేందుకు మధ్యవర్తిత్వం వహించి పాకిస్థాన్ విఫలమైన వేళ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఫోన్‌లో నలభై నిమిషాల పాటు సంభాషించుకున్న ఇరువురు హర్మూజ్ జలసంధి, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం గురించి చర్చించుకున్నారు. ట్రంప్ తనకు ఫోన్ చేశారని, ఇద్దరి మధ్య ద్వైపాక్షిక అంశాలు ప్రస్తావనకు వచ్చాయని మంగళవారం ఎక్స్ వేదికగా మోడీ పంచుకున్నారు. ఇరాన్, అమెరికా మధ్య రెండో దఫా చర్చల వార్తలు ఊపందుకున్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీతో డొనాల్డ్ ట్రంప్ ఫోన్‌లో మాట్లాడడం ప్రాధాన్యం సంతరించుకుంది. హర్మూజ్ జలసంధి సంరక్షణ, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై మోడీ, ట్రంప్ చర్చించుకున్నారు. నా స్నేహితుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ వచ్చింది. భారత్ అమెరికా మధ్య వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గురించి ఇద్దరం మాట్లాడుకున్నాం. భవిష్యత్‌లో అన్ని విభాగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఇద్దరం కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలోని పరిస్థితులపై, హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, సురక్షితంగా ఉంచడం ఎంత ముఖ్యమో కూడా చర్చించాం' అని మోడీ ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

2లో

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

మొదటి తరువాయి

సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

మొదటి తరువాయి

సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రపంచం ముందు పాక్ పరువు బజారున

**-ఇరాన్-అమెరికా చర్చలు జరిగిన హోటల్ బిల్లు కూడా చెల్లించలేని పాకిస్తాన్!**

**-హోటల్ నోటీసులతో అసలు రంగు బయటపడింది.**

**-ట్రంప్ ప్రశంసలు కురిపించిన వేళ.. అప్పుల ఊబిలో షెహబాజ్ ప్రభుత్వం.**

న్యూఢిల్లీ



ఇరాన్-అమెరికా మధ్య శాంతి చర్చలకు వేదికగా నిలిచి, ప్రపంచం ముందు గొప్పలు పోతున్న పాకిస్తాన్ అసలు వ్యవహారం ఇప్పుడు బయటపడింది. రెండు దేశాల మధ్య చర్చలకు వేదికైన ఇస్లామాబాద్‌లోని హోటల్ బిల్లు కూడా చెల్లించలేక ప్రపంచం ముందు అవమానం పాలైంది. ఇరాన్-అమెరికా మధ్య పాకిస్తాన్ వేదికగా ఇటీవల శాంతి చర్చలు జరిగాయి. ఏప్రిల్ 10-12 వరకు ఇస్లామాబాద్‌లోని హోటల్ సెరెనా వేదికగా శాంతి చర్చలు జరిగాయి. దీనికి ఇరు దేశాలకు చెందిన అగ్రనేతలు హాజరయ్యారు. వీరికి పాక్ ప్రభుత్వం ఆతిథ్యం ఇచ్చింది. అంటే, ఇక్కడి ఆతిథ్య ఖర్చుల్ని పాక్ భరించాలి. ఇక.. ఈ చర్చలు విఫలమైన సంగతి కూడా తెలిసిందే. ఈ చర్చలు నిర్వహించడం ద్వారా ప్రపంచం ముందు తాము ఈ ప్రాంతంలో మధ్యవర్తిత్వం వహించగల సత్తా ఉన్న దేశంగా చాటింపు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా పాకిస్తాన్‌ను పొగిడాడు. పాక్ ప్రధాని షెహబాజ్, సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇంతఖ్యాతి పొందిన పాకిస్తాన్ ఇప్పుడు ఇదే విషయంలో ప్రపంచం ముందు అభాసుపాలైంది.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

మొదటి తరువాయి

వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన యూత్ ఐకాన్ కాంగ్రెస్ యువనేత కంజర్ల ప్రణవ్ యాదవ్

ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ) సనత్ నగర్ డివిజన్ నెహ్రూ పార్కు ప్రాంగణంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ యువనేత యూత్ ఐకాన్ కంజర్ల ప్రణవ్ యాదవ్ పాల్గొన్నారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాలతో ఘన నివాళులు అర్పించారు అనంతరం కంజర్ల ఎల్లయ్య యాదవ్ ట్రస్ట్ తరపునుంచి సుమారు 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ యువనేత యూత్ ఐకాన్ కంచర్ల ప్రణవ్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేదల ఆశా కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారత రాజ్యాంగ నిర్మాతగా, తొలి న్యాయశాఖ మంత్రిగా,





సామాజిక సంస్కర్తగా, విద్యావేత్త మరియు ఆర్థికవేత్తగా, భారతరత్నగా పేరుందిన గొప్ప మహోన్నత వ్యక్తి అని ప్రజల కోసం ఎన్నో గొప్ప త్యాగాలు చేశారని మరి ఈరోజు కూడా భారతదేశంలో బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారని సంతోషం వ్యక్తపరిచారు, అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర నేత్రాలయ అధినేత డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ యువనేత కంజర్ల ప్రణవ్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించి మరెన్నో మంచి కార్యక్రమాలతో ప్రజల ముందుకు రావాలని యువ నేత కంజర్ల ప్రణవ్ యాదవ్ కు పిలుపునిచ్చారు, ఇంకా ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆర్బి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమల్ రాజ్, సంతోష్ , మిథుల్, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్.బి.ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ / సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 14, దేవరకొండ పట్టణం బస్టాండ్ వద్ద గల డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే బాలు నాయక్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వచ్చిన ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయిన ఆశయాలను అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకు వెళ్లినప్పుడే మనము ఆయనకు నిజమైన ఘన నివాళులు అర్పించిన వారమయితామని ఎమ్మెల్యే అన్నారు. డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం కాకుండా అన్ని వర్గాల వారికి కోసం పనిచేసిన గొప్ప మహనీయుడని, సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన గొప్ప నాయకుడని అన్నారు. సమాజానికి ఎల్లప్పుడూ దిష నిర్దేశం చేస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా











అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పని చేయాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం సమానత్వం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా దేశం రాష్ట్రాలు పరిపాలన ప్రజలకు అందించి వారి ఆశయాలను నెరవేర్చుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో పార్వతి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఆలంపల్లి నరసింహ ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు సర్పంచులు కౌన్సిలర్లు ప్రభుత్వ అధికారులు సంక్షేమ శాఖ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు: నివాళు లర్పించిన సర్పంచ్ అరవింద నాయక్



యాచారం మండలం సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 14 యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంతన్ గౌరెల్లి గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుకర్ ఆర్టీసీ కనక యాదయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామకార్యదర్శి కడారి యాదయ్య కనక శ్రీను జంగయ్య సత్యానంద్ యాదయ్య పఠాన్ అఖిల్ ఖాన్ ఎం ఆర్ పి ఎస్ నాయకులుగ్రామ ప్రజలు ఘనంగా నివాళులర్పించారు గ్రామ సర్పంచ్ అరవింద్ మాట్లాడుతూ న్యాయం సమానత్వం స్వేచ్ఛ అనే విలువలతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భారత ప్రజాస్వామ్యానికి ఆజారమారమైన పునాది వేశారు సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కి ఆయన చేసిన కృషి అపారమైన ఆయన చూపించిన మార్గం ఈరోజుకి కూడా సమాజానికి దిషానిర్దేశం చేస్తుంది అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయాలను మనమందరం ఆచరణలోపెట్టాలని సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిస్తున్నాను ప్రతి పౌరుడు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమగ్ర అభివృద్ధి సాధించాలని అన్నారు

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**-మాల మహానాడు ఆధ్వర్యంలో**



శాలిగౌరారం, ఏప్రిల్ 14, (సామాజిక తెలంగాణ) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మాల మహానాడు ఆధ్వర్యంలో శాలిగౌరారం మండల కేంద్రం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు వల్లమల సైదులు,అడ్వకేట్ బల్లెం ఉదయ్ కుమార్,వార్డు సభ్యులు బల్లెం సత్యమ్మ- వెంకటయ్య,గండమళ్ళ నగేష్,చిలుకూరు నాగరాజు,బల్లెం ప్రణయ్ తరంగ,మక్క బుచ్చి రాములు,పట్టేటి రాములు,బల్లెం నవనీత తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి

**-డాక్టర్ ఎం జయశ్రీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు**







హైదరాబాద్, ఏప్రిల్ 14, సామాజిక తెలంగాణ:- తలసేమియా తో బాధపడుతున్న చిన్నారుల కోసం మల్కాజ్గిరి యునైటెడ్ క్లబ్ గాంధీ పార్క్ ఆవరణలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం జయశ్రీ విచ్చేసి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, కామినేని డాక్టర్స్ తో కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమ నిర్వహకులు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ టి సురేందర్ మరియు తుమ్మల విజయ్ కాంత్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తలసేమియా చిన్నారులకు ఉచిత సేవలు అందిస్తున్న కామినేని యాజమాన్యానికి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మానవసేవే మాధవ సేవగా భావించి తలసేమియా తో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు వాలంటరీగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ పీఆర్వో యాదగిరి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ టెక్నికల్ డైరెక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల సేమియా జన్యుపరమైన వ్యాధి అన్నారు ఈ జన్యుపరమైన లోపంతో జన్మించిన పిల్లలలో రక్తం ఉత్పత్తి ఉండదు కావున ప్రతి 15 రోజులకు తప్పనిసరిగా రక్తం ఎక్కించ వలసి ఉంటుంది అన్నారు కావున వారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయవలసిందిగా వాలంటీర్లకు పిలుపునిచ్చారు.

# డా. బి .ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్స వాల్లో పాల్గొన్న భువనగిరి

**-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**








భువనగిరి ఏప్రిల్ 14 సామాజిక తెలంగాణ భారత,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో లిభువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్,చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు, కార్య కర్తలు,మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ,అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీ యుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం జిల్లా అధికారులు,చైర్మన్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,అన్ని పార్టీల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సహాయ కార్యదర్శి గా ఎన్నికైన దాసరి శ్రీనివాస్ వకీల్ సాబ్ కి ఘన సన్మానం



యాచారం సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 14 యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇబ్రహీంపట్నం కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా దాసరి శ్రీనివాస్ కు మాల్ గ్రామపంచాయతీ తరపున ఘనంగా సన్మానించారు గుండ్లపల్లి మురళి సోషల్ వర్కర్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, మాట్లాడుతూ అడ్వకేట్ దాసరి శ్రీనివాస్ యాదవ్ ఇంకా ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో మాల్ గ్రామపంచాయతి ఉప సర్పంచ్ కొండాపురం మల్లమ్మ ఎం ఆర్ పి ఎస్ మండలనాయకులు కంబాలపల్లి సాయిలు కాసారపు బాలమ్మ డెరంగుల రమేష్ చాట్ల సత్తమ్మ , పున్నం అశోక్ , కమ్మకిచ్చు ప్రసాద్, నరోజు రమేష్ చారి, గోలి జగదీష్, కొమ్ము నరేష్ వంకేశ్వరం జగన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దళితుల ఆరాధ్యదైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్- డిసిసి జనరల్ సెక్రెటరీ ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్



ఏప్రిల్ 14 బన్సీలాల్ పేట్ (సామాజిక తెలంగాణ) సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ డివిజన్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సికింద్రాబాద్ డిసిసి ప్రెసిడెంట్ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోటా నీలిమ పాల్గొన్నారు ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించారు నిరంతరం ప్రజల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు, అలాగే అమీర్పేట్ డివిజన్ కాంగ్రెస్ యువనేత సికింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రెటరీ ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు దళితులు ఆరాధ్య దైవం భారతదేశానికి ఒక ఆణిముత్యం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు

## మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన అధికారులు



దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 14

, దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసీ నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని ఆయన ఆశయాలను ప్రజలకు అందించడమే మన యొక్క కర్తవ్యమని పూర్ణచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శానిటైజర్ ఇన్స్పెక్టర్ ఏఈ రాజు నీల రవి చంద్రమౌళి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


## బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళు లర్పించిన ఆలేటి శ్రీనివాస్ గౌడ్



(శాలిగౌరారం, ఏప్రిల్ 14, సామాజిక తెలంగాణ):-

భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకుని హైదరాబాద్,ఎల్ బి నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ పూల మాల తో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో పలువురు బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు



దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 14,

దేవరకొండ పట్టణంలో బస్టాండ్ వద్ద గల డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారము బిజెపి నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జరుపుకోవడం మనం గర్వించదగిన విషయమని, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని, ఆయన ఉన్నత చదువులు చదువుకొని దేశానికి రాజ్యాంగం రాయడం భారతదేశం గర్విస్తుందని ఆయన అన్నారు. అంటరాని వారని ఎంతోమంది అవమానపరిచిన పట్టు వదలకుండా గొప్ప చదువులు చదివి బడుగు బలహీన వర్గాలకు షెడ్యూల్ కులాలకు ఆయన మరపురాన్ని రాజ్యాంగాన్ని అందించాడని బెజవాడ శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల అంజయ్య చెనమోనీ రాములు బిక్షపతి వినోద్ శ్రీను రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్**

**-గ్రామ పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మాదగౌని కవితా ప్రభంజనం గౌడ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజనం గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అనువాడ అనే గ్రామానికి చెందిన రాంజీ సక్పాల్, బీమాభాయి అంబేద్కర్ తల్లిదండ్రులు. వారు మహార్ కులస్తులు సక్పల్, మిలిటరీ చేరి సుబేదార్ గా ఎదిగారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే చిన్న పట్టణంలో ఉద్యోగం చేస్తూ ఉండేవాడు ఆ పుణ్య దంపతులకు 14 సంతానం వీరిలో చివరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మౌ పట్టణంలో 1891 ఏప్రిల్ 14న జన్మించాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తను చిన్న వయసులో ఎన్నో ఆటుపోటులను ఎదిరించి ముందుకు సాగారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు, నిన్ను నీవు విశ్వసించు, ధర్మం మన పక్షాన ఉండగా యుద్ధం ఊటమన్నది కల, మన పోరాటం భౌతిక పరమైనదో, సామాజిక పరమైనదో కాదు, పూర్తిగా ఆత్మ ఔన్నత్యమైనది. సంపద కోసమో, అధికారం కోసమో, మన పోరాటం లేదు. స్వేచ్ఛ కొరకు పోరాడుతున్నాం, మానవ వ్యక్తిత్వం పునః సంస్కరణ కోసం పోరాడుతున్నాం. ఈ పోరాటమే ఆనందదానికి మూలము అంటాడు డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్. అంబేద్కర్ అసమానతులపై సమరం అంచలంచలు మెరుగైంది. ఎవరెన్ని అవరోధాలు సృష్టించిన అంజననాత్మక లక్ష్యం వీడలేదు. అంటరానితనాన్ని తుదుమటించడంలో శిఖర సమానం ఆయన. అసమాన విద్యావంతుడు







అంబేద్కర్. దళిత చైతన్య మూర్తి, రాజనీతి కోవిదుడు, న్యాయ శాస్త్ర దిట్ట, పరిపాలన దక్షకుడు, రచన దురందరుడు, భారత రాజ్యాంగ నిర్మాత ఆయన బహుముఖ ప్రజ్ఞావంతుడు, ఈ దేశ భవితకు ఆయన ఆలోచనలు అభిప్రాయాలు నేటికీ మూలధారాలే, ఒక్క మాటలో చెప్పాలంటే కోట్లాది భారతీయుల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. అనేక సంస్కృతులు, భాషలు, విభిన్న ఆచారాలు, గల భారతదేశంలో ఈ నాటికి ప్రజాస్వామ్య యుతంగా ఉండటానికి అతని దూరదృష్టి అతనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ఇందుకు మూలం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఆటుపోటుల మధ్య ఉన్నతమైన చదువులు చదువుతూ డిగ్రీలు పొందాడు. బి.ఎ. (బాంబే విశ్వవిద్యాలయం 1912), ఎం.ఎ. (కొలంబియా విశ్వవిద్యాలయం 1915), ఎమ్మెస్సీ (లండన్ స్కూల్ ఆఫ్ ఏకనామిక్స్ 1921), పి.హెచ్.డి. (కొలంబియా విశ్వవిద్యాలయం 1927), డీ.ఎస్.సి ( లండన్ విశ్వవిద్యాలయం 1923), బారిష్టర్ ఎట్ లా (గ్రేస్ ఇన్ లండన్ 1923), ఎల్. ఎల్. డి ( కొలంబియా విశ్వవిద్యాలయం 1952 గౌరవపట్టా), డి. లిట్. ఉస్మానియా విశ్వవిద్యాలయం 1953, గౌరవపట్టా, అందరినీ సమానంగా చూడాలి" అని చట్టాలు చేసినప్పటికీ, అప్పటి వరకూ కుల వివక్షను ఎదుర్కొన్న కులాల వారు, ఊరికి దూరంగా నెట్టివేయబడ్డవారు, తమ కుటుంబాల్లో తమ బందువుల్లో ఎవరూ చదువుకున్న వారు లేకపోవడం వల్ల సమాజికంగా వెనుకబాటుతనంలోనే ఉండిపోతానారు. ఎప్పటికీ విద్యకు, ఉద్యోగ అవకాశాలకు, రాజకీయ పదవులకు దూరంగానే ఉండిపోయే ప్రమాదం ఉంది. అటువంటప్పుడు చట్టాల్లో తప్ప నిజజీవితంలో సమానత్వం ఉండదు. దీన్ని రూపు మాపాలి అంటే, సామాజికంగా వెనుకబడ్డ కులాలకు కొన్ని సీట్లు కేటాయించి, ఆ సీట్లలో వారు మాత్రమే నియమించబడేలా చేయాలి. వారిని సామాజ నిర్మాణంలో ప్రాతినిధ్యం వహించేలా చెయ్యాలి. అందుకోసమే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) మరియు 16(4) ద్వారా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా అంబేద్కర్ కృషి చేసారు. ఈ ఆర్టికల్స్ వల్ల రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలో విద్య, ఉద్యోగ, రాజకీయాలలో ఏస్సీ మరియు ఎస్టీ లకు నిర్ణీత సంఖ్యలో సీట్లను రిజర్వ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. రిజర్వేషన్ సిస్టం చేసే పని ఒకొక్కరిని ఒక్కోలా చూడటం కాదు. సమాజంలో ఉన్న అసమానతల్ని రూపు మాపడం.1927లో మహాడ్లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర, గుజరాత్ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని అంటరానివారు తాగకూడదని, చెరువులోనికి ప్రవేశించకూడదని నిషేధం ఉండేది. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది ఆ చెరువులోని నీటిని తాగారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. తిలక్ గనుక అంటరానివాడుగా పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అని ఉండడు. 'అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశారు అని గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ అంబేద్కర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితా ప్రభంజనం గౌడ్, పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి, అంగన్వాడి టీచర్ సుధారాణి, ఆశా వర్కర్ మణెమ్మ, వార్డు సభ్యులు మహేశ్వరమ్మ సత్యారెడ్డి, దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, రామన్ గౌడ్, సుకుమార్, వెంకటేష్ నాయుడు, తారాచంద్ గౌడ్, పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ /సామాజిక తెలంగాణ/ ఏప్రిల్ 14,

గుడిపల్లి మండలం చిలకమర్రి గ్రామ సర్కిల్లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బి ఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మంగళవారము కార్యకర్తలతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని జరుపుకోవడం మన అదృష్టమని, ఆయన కన్న కళలను దేశ రాష్ట్రాలు పాలించే నాయకులు ప్రజల ఆశయాలను నెరవేర్చాలని అప్పుడే మనము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని ఆయన అన్నారు.



భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా ఎదుగుతుందంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని, అంబేద్కర్ కలలు కన్నా కళలను పేదవాళ్లకు బలహీన వర్గాలకు అందించినప్పుడే ఆయన ఆశయాలను ముందుకు నడిపినప్పుడే మనము నిజమైన నివాళులుగా గుర్తించాలన్నారు. కుల వివక్షతకు తావు లేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్యత దేశంగా భారతదేశాన్ని తీర్చేందుకు బాబా సాయబ్ అంబేద్కర్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కే బిల్యా నాయక్ జాలే నరసింహారెడ్డి వి రమేష్ వల్లపు రెడ్డి టి వి ఎన్ రెడ్డి నర్సింహారెడ్డి అశ్విని కూన శేఖర్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాశం అశోక్ గౌడ్ మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా

హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 14

డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ కు ఘనంగానివాళు లు అర్పించిన ఎల్బినగర్ నియోజక వర్గకాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, పాశం అశోక్ గౌడ్ బుడ్డా సత్యనారాయణ ,నెలపాటి రామారావు రంగా రెడ్డి ఎస్ టి సెల్ వైస్ చైర్మన్ చర్ల రమేష్ పాల్గొన్నరు ఎల్బీ నగర్లో అంబేద్కర్ జయంతి వేడుకలు భీంరావ్ రాంజీ అంబేద్కర్ 135 వ జయంతి శు భాకాంక్షలతో... పూల మాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రపంచ మేధావి న్యాయ శాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూపశిల్పి భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ దార్శనికుడు సంఘ సంస్కర్త విధ్యా ప్రదాత




అసమానతలు అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి బోధించు, సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్. బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతిని సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

సామాజిక తెలంగాణ ఏప్రిల్ 14 ఎస్ టెన్ డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

దేవరకొండ పట్టణ కేంద్రం సిపిఎం కార్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్లా వెంకటయ్యలి ఈ సందర్భంగా మాట్లాడుతూ.నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ . అంబేద్కర్ అన్నారు.బాబాసాహెబ్ మనకు ఇచ్చిన ప్రధాన ఆయుధం 'విద్య'. ఆయన స్వయంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొని, ప్రపంచం గర్వించే స్థాయికి ఎదిగారు. నేడు మనమంతా వివిధ హోదాలో ఇక్కడ ఉన్నామంటే అది ఆయన రాసిన రాజ్యాంగం వల్ల,ఆయన కల్పించిన హక్కుల వల్లే. శ్రీమన దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి బిడ్డ ఉన్నత చదువులు చదవాలి, అది మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు.ఆయన సబ్బండ వర్గాల గొంతుక.మహిళలకు ఓటు హక్కు, కార్మికులకు పని గంటల తగ్గింపు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇలా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. కులమతాలకు అతీతంగా అందరూ సమాన గౌరవంతో బతకాలన్నదే ఆయన ఆశయమని అన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అనుగుణంగా నీటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు "బోధించు, సమీకరించు, పోరాడు' అన్న బాబాసాహెబ్ నినాదాన్ని మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడమే కాదు,ఆయన సిద్ధాంతాలను మన జీవితాల్లో ఆచరించాలి. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాడపల్లి యాదగిరి, బిజిలి లింగయ్య,నల్లా శ్రీను,పర్వాత రెడ్డి, జహంగీర్, నర్సింహా, వేంకటేష్,ఆంజయ్య, తదితరులు పాల్గొన్నారుద

## దళితుల ఆశాకిరణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్- దళిత రత్న అవార్డు గ్రహీత పుట్టల శేఖర్



ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)

సనత్ నగర్ డివిజన్ శ్యామలకుంట బస్తీ అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత పుట్టల శేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సార్ నగర్ సిఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు బస్తివాసులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత పుట్టల శేఖర్ మాట్లాడుతూ అందరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు దళితులు కోసం తుది శ్వాస వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆయన అమరుడని ఈరోజు దళితులు గొప్పగా చదువుల్లో రాణించి ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆయన కల్పించిన రక్షణ కవచనం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్ రామచందర్ , బండారి దేవదాస్, కే యాదగిరి ,బి యాదగిరి, పి మోహన్, ఈ రవి, జీ ధనుష్, ఈ చిన్న, ఎల్లయ్య, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు

## అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్.

**-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**-ఎంజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్**







భువనగిరి,ఏప్రిల్ 14

(ప్రజాజ్యోతి)భారతదేశాన్ని అత్యున్నత విలువలతో కూడిన లౌకిక,గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా తీర్చి దిద్దేందుకు కృషిచేసిన రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, భువనగిరి పట్టణంలోని, అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థపాక రాష్ట్ర అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు,భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్,దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు, మహిళా,సాధికారతకు మరియు,కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయమని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.తెలంగాణలోని మన ఇందిరమ్మ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే ముందుకు సాగుతోందని,సామాజిక న్యాయమే లక్ష్యంగాదేశంలోనే తొలిసారిగా మన కాంగ్రెస్ ప్రభుత్వం,చేపట్టిన కుల గణన ద్వారా వనరులు మరియు,అవకా శాలను , జనాభా,ప్రాతిపదికన అందరికీ సమానంగా పంపిణీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు రాజ్యాంగ పరిరక్షణలో మరియు,మానవ హక్కుల సాధనలో మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ఇంతియాజ్ మాట్లాడుతు ప్రజాస్వా మ్యాన్ని,మతోన్మాదుల నుండి కాపాడు కోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. బీజేపీ మతోన్మాదం సృష్టించి ఎన్నికల్లో ఓట్లను దండు కోవాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ ఉన్నంత కాలం అది సాధ్యం కాదని అన్నారు. అలాగే అంబేద్కర్ ఆశయాలను కొనసా గించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



సామాజిక తెలంగాణ ఏప్రిల్ 14 ఎస్ టెన్ డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

బార్ అసోసియేషన్ 14-04-2026 న దేవరకొండ న్యాయస్థానంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల న్యాయ సేవాధికారం సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి కే అనిత , జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ మరియు సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, నేమ్మి కంటి గౌరీ శంకర్, కార్యదర్శి వనం జగదీశ్వర్ పాల్గొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫోటోకు పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన ద్వారా ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ భారతదేశంలో ఒక జాతీయ స్థాయి పౌర కార్యక్రమంగా, సమానత్వం, రాజ్యాంగ హక్కులు మరియు అందరికీ విద్య కోసం వాదించిన ప్రముఖ సంఘ సంస్కర్త మరియు న్యాయవేత్త అయిన డాక్టర్ భీమరావు రామ్జీ అంబేద్కర్ జన్మదినం స్మరించుకుంటుంది. ముఖ్యంగా ఈ రోజు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం మరియు కుల వివక్ష నిర్మూలనపై ఆలోచనలను ప్రోత్సహిస్తుందిభారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన అపారమైన పాత్రకు, అలాగే మహిళల హక్కులు మరియు కార్మిక సంస్కరణల కోసం ఆయన చేసిన కృషికి డాక్టర్ అంబేద్కర్ గౌరవించబడ్డారు. మీ ఆశయ సాధనలో, అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నిలువాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈనాటి కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వస్కూల శ్రీనివాసులు, చెనగాని అశోక్, ఇడం రవికుమార్, ఉప్పల రమేష్, ఎండి రియాజుద్దీన్, సభావత్ శ్రీకాంత్, యాదయ్య, శంకర్, బోలె సాయి, నక్క వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, బొడ్డు ఆంజనేయులు, శ్రీరామ్, సురేష్, రమేష్, షణ్ముఖ, బిక్షపతి మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా డా బి .ఆర్. అంబేద్కర్ 135వ. జయంతి
## తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ

**-బిషప్ దుర్గం ప్రభాకర్**
**ఇరుగు సంసోన్**



సూర్యాపేట : ఏప్రిల్ 14, (సామాజిక తెలంగాణ)

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు సంసోన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ లు సూర్యాపేట లో డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి 135 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడనీ ) (1891 ఏప్రిల్ 14 - 1956 డిసెంబరు 6) ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడనీ అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా, రాజ్యాంగ శిల్పి కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడనీ న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేసి మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేసిన గొప్ప సంఘ సంస్కర్త.భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి నవ భారత నిర్మాత. 1956లో నేను హిందూ మతం లో పుట్టిన హిందూ మతం లో చావనని బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారనీ,1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను మరణాంతరం ప్రకటించిందనీ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకులు ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారనీ అన్నారు 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపికైయ్యాడనీ నేటి యువతరానికి గొప్ప ఆదర్శ ప్రాయుడని అన్నారు

## అంబేద్కర్ ఆశయాలు చాలా గొప్పవి- కొలను బాల్ రెడ్డి





ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నెహ్రూ పార్క్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోలను బాల్రెడ్డి పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు భారత రాజ్యాంగ శిల్పి సంఘసంస్కర్త అంటారనితనపై పోరాడిన గొప్ప నాయకుడు భారతదేశం మొదటి న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పాత్ర సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు అలాగే మాన్కార్ అర్జున్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ఆర్.బి. రవికుమార్ ఆర్.బి మహేష్ , మిథున్, సోను, గౌతమ్ ముదిరాజ్, అఖిల్ ,బన్నీ, హర్ష, చెర్రీ తదితరులు పాల్గొన్నారు

## మోతీ నగర్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన బిజెపి సీనియర్ నాయకులు పిట్ల మనోహర్



ఏప్రిల్ 14 మూసాపేట్ (సామాజిక తెలంగాణ)
మూసాపేట్ డివిజన్ మోతి నగర్ క్రాస్ రోడ్ బోరబండలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ మూసాపేట్ డివిజన్ పూర్వ అధ్యక్షులు పిట్ల మనోహర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో గొప్ప గొప్ప రాజ్యాంగాలను రచించిన వ్యక్తి అని ఆయన ఆశయాలు చాలా గొప్పగాని కొని ఆడారు ఈ కార్యక్రమంలో నాగరాజు, రమేష్ కితావత్, జనసేన నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అణగారిన వర్గాల మధ్య చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడు అంబేద్కర్ : దారా మౌనిక మహేష్





బషీర్ బాగ్, ఏప్రిల్ 14 (సామాజిక తెలంగాణ) :
సమాజంలో సమాన అవకాశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గం దోహదపడుతుందని స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు దారా మౌనిక, దారా మహేష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం దారా మహేష్ , దారా మౌనిక వేర్వేరుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతునే అణగారిన వర్గాల మధ్య అంబేద్కర్ చైతన్యం తీసుకొచ్చారన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరితేనే అంబేద్కర్ కన్న కలలు నిజమవుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో పయనించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో సనా (చింతల్), తక్దీర్ (సుచిత్ర) తదితరులు ఉన్నారు.

## 135 వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కార్పొరేట్ కొత్త గూడెం ఏరియాలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ తరపున మమ్మల్ని పిలవడం జరిగింది. ఆరేపల్లి రామచందర్ గంగారం లింగమూర్తి ప్రధాన కార్యదర్శి పాల్గొని అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం ఎంఈఓ జింక మల్లేష్ రావుస్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ కనుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసినారు



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
ఈరోజు స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి రామగుండం ఎంఈఓ జింక మల్లేశం మరియు రావుస్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ మరియు దళిత సంఘాల జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వేసినారు.

## చిన్న మారూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్
- గ్రామ ఉపసర్పంచ్ పింజరి భాష
- గ్రామ పంచాయతీ కార్యదర్శి కే సాయికుమార్







వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
చిన్నంబావి మండల పరిధిలోని చిన్న మారూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మద్దూర్ శంకర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి కే సాయికుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ ఉపసర్పంచ్ పింజరి భాష మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అనువాద అనే గ్రామానికి చెందిన రాంజీ సక్పాల్, బీమాభాయి అంబేద్కర్ తల్లిదండ్రులు. వారు మహార్ కులస్తులు సక్పల్, మిలిటరీ చేరి సుబేదార్ గా ఎదిగారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే చిన్న పట్టణంలో ఉద్యోగం చేస్తూ ఉండేవాడు ఆ పుణ్య దంపతులకు 14 సంతానం వీరిలో చివరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మౌ పట్టణంలో 1891 ఏప్రిల్ 14న జన్మించాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తను చిన్న వయసులో ఎన్నో ఆటుపోటులను ఎదిరించి ముందుకు సాగారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు, నిన్ను నీవు విశ్వసించు, ధర్మం మన పక్షాన ఉండగా యుద్ధం ఊటమన్నది కల, మన పోరాటం భౌతిక పరమైనదో, సామాజిక పరమైనదో కాదు, పూర్తిగా ఆత్మ ఔన్నత్యమైనది. సంపద కోసమో, అధికారం కోసమో, మన పోరాటం లేదు. స్వేచ్ఛ కొరకు పోరాడుతున్నాం, మానవ వ్యక్తిత్వం పునః సంస్కరణ కోసం పోరాడుతున్నాం. ఈ పోరాటమే ఆనందదానికి మూలము అంటాడు డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్. అంబేద్కర్ అసమానతులపై సమరం అంచలంచలు మెరుగైంది. ఎవరెన్ని అవరోధాలు సృష్టించిన అంజనాత్మక లక్ష్యం వీడలేదు. అంటరానితనాన్ని తుదుమటించడంలో శిఖర సమానం ఆయన. అసమాన విద్యావంతుడు అంబేద్కర్. దళిత చైతన్య మూర్తి, రాజనీతి కోవిదుడు, న్యాయ శాస్త్ర దిట్ట, పరిపాలన దక్షకుడు, రచన దురందరుడు, భారత రాజ్యాంగ నిర్మాత ఆయన బహుముఖ ప్రజ్ఞావంతుడు, ఈ దేశ భవితకు ఆయన ఆలోచనలు అభిప్రాయాలు నేటికీ మూలధారాలే, ఒక్క మాటలో చెప్పాలంటే కోట్లాది భారతీయుల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. అనేక సంస్కృతులు, భాషలు, విభిన్న ఆచారాలు, గల భారతదేశంలో ఈ నాటికి ప్రజాస్వామ్య యుతంగా ఉండటానికి అతని దూరదృష్టి అతనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ఇందుకు మూలం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఆటుపోటుల మధ్య ఉన్నతమైన చదువులు చదువుతూ డిగ్రీలు పొందాడు. అందరినీ సమానంగా చూడాలి" అని చట్టాలు చేసినప్పటికీ, అప్పటి వరకూ కుల వివక్షను ఎదుర్కొన్న కులాల వారు, ఊరికి దూరంగా నెట్టివేయబడ్డవారు, తమ కుటుంబాల్లో తమ బందువుల్లో ఎవరూ చదువుకున్న వారు లేకపోవడం వల్ల సమాజికంగా వెనుకబాటుతనంలోనే ఉండిపోతానారు. ఎప్పటికీ విద్యకు, ఉద్యోగ అవకాశాలకు, రాజకీయ పదవులకు దూరంగానే ఉండిపోయే ప్రమాదం ఉంది. అటువంటప్పుడు చట్టాల్లో తప్ప నిజజీవితంలో సమానత్వం ఉండదు. దీన్ని రూపు మాపాలి అంటే, సామాజికంగా వెనుకబడ్డ కులాలకు కొన్ని సీట్లు కేటాయించి, ఆ సీట్లలో వారు మాత్రమే నియమించబడేలా చేయాలి. వారిని సామాజ నిర్మాణంలో ప్రాతినిధ్యం వహించేలా చెయ్యాలి. అందుకోసమే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) మరియు 16(4) ద్వారా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా అంబేద్కర్ కృషి చేసారు. ఈ ఆర్టికల్స్ వల్ల రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలో విద్య, ఉద్యోగ, రాజకీయాలో ఏస్సీ మరియు ఎస్టీ లకు నిర్ణీత సంఖ్యలో సీట్లను రిజర్వ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. రిజర్వేషన్ సిస్టం చేసే పని ఒకొక్కరిని ఒక్కోలా చూడటం కాదు. సమాజంలో ఉన్న అసమానతల్ని రూపు మాపడం. 1927లో మహాద్లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర, గుజరాత్ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని అంటరానివారు తాగకూడదని, చెరువులోనికి ప్రవేశించకూడదని నిషేధం ఉండేది. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది ఆ చెరువులోని నీటిని తాగారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. తిలక్ గనుక అంటరానివాడుగా పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అని ఉండదు. 'అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశారు అని గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ ఉపసర్పంచ్ పింజరి భాష సందర్భంగా అంబేద్కర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ పింజరి భాష, పంచాయతీ కార్యదర్శి కే సాయికుమార్, మాజీ ఉపసర్పంచ్ గొల్ల బాలపీరు, మాజీ సర్పంచ్ మద్దూరి రామచంద్రయ్య, మద్దెల కృష్ణయ్య, అంగన్వాడి టీచర్ వినోదమ్మ, ఆశా వర్కర్ రమాదేవి, రాజమ్మ, మహిళా సంఘ సభ్యులు జమ్మేశ్వరి, పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- తీదేడు గ్రామంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు
- తీదేడు గ్రామ సర్పంచ్
- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి



చింతపల్లి ఏప్రిల్14(సామాజిక తెలంగాణ )
దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం చింతపల్లి మండలం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆమె కొనియాడారు.చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని ఆమె తెలిపారు.నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు,ఉలుపాల శేఖర్ రెడ్డి,సోనగంటి గొవర్ధనాచారి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్,సందె లక్ష్మయ్య,శివర్ల పర్వతాలు యాదవ్, గ్రామస్తులు మద్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,మద్రు శ్రీనివాస రావు,గంటెల ఆంజనేయులు, సిమర్ల రాములు,వీరమల్ల వెంకటయ్య,గంటెల చంద్రయ్య, మొరుపోజు రాజు,జక్కుల మల్లయ్య, ఇడమోని ఈదయ్య,వలమోని వెంకటయ్య, రెడ్డి వెంకటయ్య, సందె శంకర్, పంబాల చెన్నయ్య,సందె శ్రీశైలం,ఆమనూరి కుమార్, సందె అనిల్, సందె వెంకట్, మునగాల అశోక్, కొన్రెడ్డి రాములు, సందె ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నార

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు చాలా గొప్పవి - కుంట సత్యనారాయణ

ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
సనత్ నగర్ 60 ఫీట్ రోడ్డు వైష్ణవి డిజిటల్స్ స్టూడియోస్ ప్రాంగణంలో అభ్యుదయ మాల వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కుంట సత్యనారాయణ, ప్రెసిడెంట్ పేరుమాండ్ల నరేందర్, జనరల్ సెక్రటరీ రాసూరి రవిశంకర్ రావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా సొసైటీ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలతో ఘన



నివాళులర్పించారు అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ కుంట సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా అందరికీ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ప్రపంచ దేశాల సైతం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై చూశారని ఈరోజు రిజర్వేషన్ల చట్టం ఉందంటే అది ఆయన పుణ్యమేనవి చరిత్ర పూటల్లో నిలిచిన పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు

# అన్నారుగూడెంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ అందరివాడు - మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు.**

**అన్ని వర్గాలకు ఆరాధ్యుడు అంబేద్కర్ - సర్పంచ్ గొడ్ల ప్రభాకర్.**

**సమానత్వంకై పాటుపడిన మహనీయుడు - ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు.**



తల్లాడ ఏప్రిల్ 14,సామాజిక తెలంగాణ న్యూస్.
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, మరియు జై భీమ్ వారియర్స్ టీం సభ్యుల అధ్యక్షతన మహనీయుడు,విశ్వజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం పంచాయతీ కార్యాలయం మరియు అంబేద్కర్ భవన్ నందు ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,అన్ని వర్గాల ప్రజలు, రైతులు, యువతి యువకులు,జై భీమ్ వారియర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ నిన్న జాతి వర్గాలకే మహనీయుడు కాదని ఆయన అందరివాడని తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పేర్కొన్నారు,ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడని ఈరోజు ఆయన రచించిన రాజ్యాంగం మూలంగానే ఈరోజు నాలాంటి సామాన్యునికి కూడా ఈ రకమైన



గౌరవం దక్కుతుందని ఆయన సర్వజనులకు మహనీయుడని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ స్త్రీలకు కూడా సమాన వాటా దక్కాలని ఆనాడే అనేక ఉద్యమాలు చేశారని ఆయన చేసిన ఉద్యమ ఫలితాలే ఈరోజు మహిళలు అనుభవిస్తున్న ఈ 33% అవకాశాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, పంచాయతీ వార్డు మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,గుమస్తా రమేష్,



స్థానిక సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం,దొడ్డ చిన్న శ్రీనివాసరావు,గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్) ఎస్సీ సెల్ నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు,యువ నాయకులు గోవిందు సురేష్, విద్యావంతుడు కోపెల రాము, గొడ్ల సురేష్,కందుల నారాయణ,ఇస్నపల్లి చిన్నకృష్ణ,దారా కృష్ణ,గొడ్ల మోసే,గొడ్ల జాన్ వెస్లీ, ప్రసన్నకుమార్ ,సీతారాములు, వెంకటరత్నం, అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, మల్టీపర్పస్ వర్కర్లు, పంచాయతీ సహా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
11వ డివిజన్ సంజయ్ నగర్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కారంగుల రమ్య. విజయ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు.. అనంతరం ముఖ్య అతిది దాసరి విజయ్ గారికి బస్తి వాసులు సాలువాతో ఘనంగా సన్మానించు కున్నారు, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బస్తి వాసులు జీడి కుమార్ , అడ్డూరి రాములు మారపెల్లి రవికుమార్ బూడిద రమేష్ , చల్లూరి లక్ష్మీనారాయణ , వేల్పుల రవీందర్ గారు, రేణికుంట్ల శివశంకర్ సిరికొండ సది , లంక సదయ్య , గడ్డం శంకర్ గడ్డం శ్రీనివాస్ , పులిపాక రవికుమార్ కొర్రి రవి , ఆరెపెల్లి నెల్సన్, చేరాలు ,బుర్రి సది , కాసిపేట స్వామి ,మాట్ల శంకర్ , పులిపాక రవీందర్ , లంక పోషం కలువల కొమురయ్య మరియు 11.వ డివిజన్ బస్తి వాసులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది,

## ఆనందోత్సాహాలతో వేడుకలు పరికిపండ్ల నరహరి

**-Government of India లో జాయింట్ సెక్రటరీ గా నియమితులైన సందర్భంగా,**

**-గోదావరిఖని చౌరస్తా వద్ద లంక సురేష్ ఆధ్వర్యంలో పటాకులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించడం జరిగింది**



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ అయిత శివ కుమార్ స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ "పేదరికం అనేది జీవితంలో ఎదగడానికి అడ్డంకి కాదు అని అంబేద్కర్ గారి గ ఆలోచనలను ఆచరణలో చూపిస్తున్న వ్యక్తి నరహరి అన్న" అని పేర్కొన్నారు. ఇండోర్ నగరాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టడం, ఎక్కడ పనిచేసినా ఆదర్శంగా నిలవడం ఆయనకు అలవాటుగా మారింది అని కొనియాడారు
400 మందికి పైగా యువతను కలెక్టర్లుగా ఎదగడానికి ప్రోత్సాహం అందించడం ఆయన సేవా తపనకు నిదర్శనం అలాగే ద్వారా తెలంగాణలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్నారని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో కీలక అధికారిగా ఎదగడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. నరహరి అన్న గభారత ప్రజలు గర్వించే విధంగా ఆయన పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గడ్డం శంకర్, జాన్ వెస్లీ, లంక నరేష్, గడ్డం రమేష్, డిష్ రాజేష్, బొల్లి మహేందర్,శనిగరపు చింటూ యువత పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పలు,డివిజన్లో ఘనంగా నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ, కనుకుంట్ల రమేష్ చిలుక ప్రసాద్.





ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,135 వ జయంతి ఉత్సవాలను ఎల్బీనగర్ హనుమాన్ నగర్ మంద కొమరమ్మ కాలనీ విట్టల్ నగర్ సంజయ్ నగర్ అడ్డగుంటపల్లి కళ్యాణ్ నగర్ రమేష్ నగర్ గాంధీనగర్ ఏరియాలలో ఆయా వార్డులలోని నాయకులను ఎస్సీ, బీసీ మైనార్టీ వర్గాలను, కలుపుకొని,అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఇట్టి పలు కార్యక్రమాలలో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చిన్న వయసు నుండి అనేక కష్టాలను చిత్కారాలను,అంటరానితనాన్ని ఎదుర్కొంటూ ఉన్నత చదువులు చదివి ఈ సమాజం లో ప్రతి వ్యక్తి స్వేచ్ఛ స్వతంత్రాలతో ఉండాలని ప్రశ్నించే తత్వం ఉండాలని భారత రాజ్యాంగం అని మహా గ్రంధాన్ని రచించి భావితరాలు అన్ని హక్కులతో ముందుకు వెళ్లాలని మహిళలకు రిజర్వేషన్ అలాగే కార్మికుల హక్కులు విద్యా హక్కులు ఒక మనిషి మనిషిగా జీవిస్తున్నాడంటే ఇవాళ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగా ఫలితమే అని వారన్నారు కాబట్టి ఇలాంటి మహనీయుల చరిత్రను కింది స్థాయి వరకు తీసుకపోవాలని ఆలోచనతో బాబు జగ్జీవన్ రావ్ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్,జయంతులను పలు డివిజన్లో నిర్వహించడం జరిగిందని అలాగే రానున్న రోజుల్లో ఈ దేశానికి సమాజానికి సేవ చేసిన అనేకమంది మహనీయుల చరిత్రను కూడా ప్రజలకు చేర్చే విధంగా ప్రయత్నాలు మొదలు పెట్టామని అన్నారు మహాత్ర కార్యక్రమానికి సహకరించిన రామగుండం కార్పోరేషన్ లోని ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపిన నాయకులు,ఈ కార్యక్రమంలో నాయకులు,మామిడి స్వామి, రాసపల్లి రవికుమార్,ఉప్పులేటి పర్వతాలు, మామిడిపల్లి శ్రీనివాస్ కోరే శంకర్,రోడ్డ సంపత్, మిట్టపల్లి అంకుష్,కత్రోజు, మోహన్,చిలుక చంద్రమౌళి, హోలీ శంకర్, బాలయ్య,విష్ణు శేఖర్, రాంబాబు, దినేష్, బ్రహ్మం రాజేంద్రప్రసాద్, నగేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

**-తెలంగాణ రాష్ట్రరియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**

(సూర్యాపేట ప్రతినిధి : ఏప్రిల్14, సామాజిక తెలంగాణ)
యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్లి అన్నారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో కొనసాగుతున్న అస్పృశ్యత, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆనాడే పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడు అని గుర్తు



చేశారు. అంటరాని వారు పాఠశాల లోకి ప్రవేశం లేని నాడే తరగతి గది బయట కూర్చుని విద్య నేర్చుకొని ప్రపంచ దేశాలలో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అతి పెద్ద చదువులు చదివిన అంబేద్కర్ ప్రపంచంలో ఓ గొప్ప మహనీయుడు గా మారారని చెప్పారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు, దేవత్ కిషన్నాయక్, జిల్లా గౌరవ సలహాదారుడు, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి పాల సైదులు, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్, రాష్ట్ర కార్యదర్శి పర్వతం వెంకటేశ్వర్లు, దస్తగిరి, గోపాల్ రెడ్డి, చక్రు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఖమ్మం పాటి అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి వెంకన్న, బానోతు జానీ నాయకు, అయితే గాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్,సరగండ్ల కోటే స్ ,పెగిపురం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



త్రిపురారం సామాజిక తెలంగాణ ఏప్రిల్ 14న
నల్గొండ జిల్లా త త్రిపురారం మండల కేంద్రంలో స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు , అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, కార్మిక హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు అంబేద్కర్ గారిని దేశంలో అన్ని మతాలు తెగలు దళితులు గిరిజనులు వెనుకబడిన కులాలు వర్గాల సమన్యాయం చేయడం కొరకు భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మల పల్లి వెంకటరెడ్డి ఉపాధ్యాయులు వెంకట్ మహేష్ నాగరాజు ఇంద్రారెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చర్లగూడెం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

**-అంబేద్కర్ చూపిన మార్గం అందరికీ ఆదర్శం : గ్రామ సర్పంచి ముష్టి లక్ష్మి భూమయ్య.**



సంగారెడ్డి జిల్లా 14, ఏప్రిల్ ( సామాజిక తెలంగాణ ).

కంది మండల చర్లగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి ముష్టి లక్ష్మి భూమయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి ముష్టి లక్ష్మి భూమయ్య మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్యా ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకొని రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం- కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్



ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)

సనత్ నగర్ డివిజన్ నెహ్రూ పార్కు ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర నేత్రాలయ అధినేత డాక్టర్ రవీందర్ గౌడ్ ఆయన రచించిన రాజ్యాంగం దేశానికే వన్నెతెచ్చిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని న్యాయశాఖ మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలు ఆణిముత్యాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆర్బీ నరేష్, కమల్ రాజ్, రవికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు

**– బిబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దోండి రమణ**



ఆర్మూర్,ఏప్రిల్ 14 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించిన ఆర్మూర్ పట్టణ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండిరమణ అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం,స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయనకు నా వినమ్ర నివాళులు.భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశానిర్దేశం చేసి,అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ ఆయన చూపించిన మార్గం మనకు స్ఫూర్తి,ఆయన ఆలోచనలు మనకు మార్గదర్శకం.సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన కన్న కలలు భారతదేశాన్ని నిర్మించడం మనందరి బాధ్యత ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని మనం సంకల్పిద్దాం అని ఆయన అన్నారు.

# జైపూర్‌లో అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు

**- విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి,?ఏప్రిల్ 14, (సామాజిక తెలంగాణ),:

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర భూగర్భ గనుల, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలోని కోట్లాది మంది అణగారిన వర్గాల తలరాతను మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సామాజిక గౌరవం దక్కుతున్నాయని కొనియాడారు. కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడమే కాకుండా, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గుండెల్లో నింపుకొని ముందుకు సాగాలని, అప్పుడే నిజమైన సమానత్వం సిద్ధిస్తుందని మంత్రి పిలుపునిచ్చారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పండుగ రాజన్న, స్థానిక సర్పంచ్ కూన భాస్కర్, చెన్నూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందుపట్ల పాపిరెడ్డి, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చందుపట్ల జనార్దన్ రెడ్డి, కిష్టాపూర్ సర్పంచ్ దుర్గం మహేష్,స్థానిక ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్, ఇందారం సర్పంచ్ ఏం డి ఫయాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబల్ల రవి, చల్ల విశ్వంభర్ రెడ్డి,శీలం వెంకటేష్, కట్కూరి రమణారెడ్డి, బొంగోని అశోక్ గౌడ్,వేల్పుల శివ, మంతెన అభిరామ్, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నవభారత నిర్మాత అంబేద్కర్ జయంతి

నాగార్జునసాగర్ ఏప్రిల్ 14 సామాజిక తెలంగాణ

భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన సముద్రుడు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సీఐ శ్రీను నాయక్ హాజరై ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా , సామాజిక విప్లవకారుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి, ప్రపంచం గర్వించే మేధావిగా ఎదిగిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. అంటరానితనం అనే చీకటి కోణంలో వివక్షను అనుభవించిన అంబేద్కర్, దానికి పరిష్కారం కేవలం విద్య మాత్రమేనని నమ్మారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, ఎన్నో డిగ్రీలు సాధించిన ఏకైక భారతీయుడిగా ఆయన రికార్డు సృష్టించారు. "చదవండి.. సమీకరించుకోండి.. పోరాడండి" అన్న ఆయన పిలుపు దేశవ్యాప్తంగా సామాజిక మార్పుకు నాంది పలికింది అని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడిగా.. ఆయన సేవలు అనిర్వచనీయమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ అందరికీ సమాన హక్కులు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయనది కీలక పాత్ర. కుల, మత, వర్గ విభేదాలు లేని దేశాన్ని ఆయన కలలుగన్నారు. నేడు మనం అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులు ఆయన ఆలోచనా దృక్పథం వల్లే సాధ్యమయ్యాయి. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఆయన మొదటి ఆద్యుడు అని అన్నారు అంబేద్కర్ కేవలం దళితుల కోసమే పోరాడలేదు. మహిళా హక్కుల కోసం 'హిందూ కోడ్ బిల్లు'ను ప్రవేశపెట్టారు. మహిళలకు ఆస్తి హక్కు, విద్యా హక్కు కల్పించడంలో ఆయన చేసిన కృషి అనన్యం. సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు చదువుకోవాలని ఆయన బలంగా ఆకాంక్షించారు అని అన్నారు. విద్యార్థులు అందరూ అంబేద్కర్ ఆశయాలైన సమానత్వం, సౌభ్రాతృత్వం నేటికీ ఆచరించదగినవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధురి, రాజు, సతీష్, సత్యవతి, సుబ్బన్న, మల్లికార్జునరావు, నరసింహ తదితరులు పాల్గొన్నారు .



# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి**



ఏప్రిల్ 14 సామాజిక తెలంగాణ

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జానారెడ్డి మాట్లాడారు అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ మానస స్వర్ణ సుమన్,వైస్ చైర్మన్ రాజా ప్రసాద్,వివిధ వార్డుల కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,మంద గౌతమి,పాయార్డు బాబురావు ,ఆంగోతు చందులల్,మైలపల్లి జానకి,నకిరేకంటి రమణ,వి వినిష,పగడాల నాగరాజు,పట్టణ ఓబీసీ నాయకులు జంగన్న,మైనార్టీ నాయకులు ముజీబ్,యం వెంకటేష్ ,నకిరేకంటి సైదులు, కోదండరావ్, పాండు,చుక్క ప్రభాకర్,మర్రి నరేందర్, భూపతి రవి,పోలేని యాదగిరి ఆదాసు విక్రమ్,నక్క కిశోర్ ,అందుగుల రాజీవ్ రాహుల్,పెరిపోగు రాజేష్,కొమ్ము ఉదయ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# విశ్వశిఖరం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- సర్పంచ్ రామవత్ చిరంజీవి**



సామాజిక తెలంగాణ పీఏ పల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 14

పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఆ మహానీయుని జయంతి సందర్భంగా సర్పంచ్ రామావత్ చిరంజీవి మాట్లాడుతూ మనకు ఇచ్చిన ప్రధాన ఆయుధం విద్య ఆయన స్వయంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొని ప్రపంచం గర్వించే స్థాయికి ఎదిగారు నేడు మనమంతా వివిధ హోదాలో ఇక్కడ ఉన్నామంటే అది ఆయన రాసిన రాజ్యాంగం వల్ల ఆయన కల్పించిన హక్కుల వల్లే అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు ఆయన సబ్బండ వర్గాల గొంతుకలో మహిళలకు ఓటు హక్కు కార్మికులకు పని గంటల తగ్గింపు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇలా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. కులమతాలకు అతీతంగఅనుగుణంగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు బోధించు సమీకరించు పోరాడు అన్న బాబాసాహెబ్ నినాదాన్ని మనం స్ఫూర్తిగా తీసుకోవాలి కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడమే కాదు ఆయన సిద్ధాంతాలను మన జీవితాల్లో ఆచరించాలి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంగడిపేట సెక్రెటరీ రాంబాబు,పాలక వర్గ సభ్యులు రాగ్య నరేందర్, మరియు అంగన్వాడి సిబ్బంది నాయక్,వినోద్ అక్బర్, ఇబ్రహీం,మద్దిమడుగు నెల్సన్ రామయ్య, సంజయ్, ఫ్రాన్సిస్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళు లర్పించిన కంజర్ల సదానంద యాదవ్



ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)

సనత్ నగర్ డివిజన్ నెహ్రూ పార్క్ ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళు లర్పించారు కాంగ్రెస్ సీనియర్ నేత కంజర్ల సదానంద యాదవ్ ప్రపంచ దేశాల సైతం తన వైపు చూసేలా భారత రాజ్యాంగాన్ని రచించిన ఆణిముత్యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఆయన ఆశయ సాధకుడని తెలిపారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 14:(సామాజిక తెలంగాణ):-

మాడుగులపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇటికల జాన్ రెడ్డి, నాగరాజు, మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అంటరానితనం వంటి ఎన్నో అవమానాలు ఎదుర్కొని భవిష్యత్తులో నా జాతి బిడ్డలకు ఇలాంటి జరగవద్దని తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, మండల నాయకులు పల్నాటి రామిరెడ్డి, ఐతేగోని సైదులు, భూ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి, నల్లబోతు సైదులు, వెంకన్న, రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త, పండితుడు

**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 135 జయంతి వేడుకలు**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 14

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ మొదుగల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొనడం జరిగింది. తనంతరం చైర్మన్ చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ రకదాన శిబిరంలో 40 మంది స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగింది.అంబేద్కర్ సీనియర్ నాయకులు కొరగాని లింగస్వామి,బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య,ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకే కాకుండా సంపండ వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త, పండితుడు మరియు వివిధ మతాల ఆలోచనాపరుడు. 1936 ఆగస్టు 15న, ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి, ఎక్కువగా శ్రామిక వర్గ ప్రజలను కలిగి ఉన్న ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. 1942 సంవత్సరంలో ఆయన భారత గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక సభ్యుడిగా నియమితులయ్యారు. 1946 సంవత్సరంలో, ఆయన బెంగాల్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. అదే సమయంలో అతను తన "శూద్రుడు ఎవరు?" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ప్రచురించబడింది.స్వాతంత్ర్యం తరువాత, 1947 సంవత్సరంలో, దేశ మొదటి ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మొదటి మంత్రివర్గంలో ఆయన న్యాయ మరియు న్యాయ మంత్రిగా నియమితులయ్యారు, కానీ 1951 సంవత్సరంలో, కాశ్మీర్ సమస్య, భారతదేశ విదేశాంగ విధానం మరియు హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాన మంత్రి నెహ్రూ విధానంతో విభేదాలను వ్యక్తం చేస్తూ, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మూడు రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నారు. 1932 సంవత్సరంలో, డాక్టర్ అంబేద్కర్ మహాత్మా గాంధీతో 'పూనా ఒప్పందం'పై సంతకం చేశారు, దీని ద్వారా దళిత తరగతులకు ప్రత్యేక ఓటర్లను డిమాండ్ చేసే ఆలోచనను ఆయన విరమించుకున్నారు (కమ్యూనల్ అవార్డు)1952 సంవత్సరంలో, కొలంబియా విశ్వవిద్యాలయం అతనికి ఎల్ ఎల్. డి డిగ్రీని ప్రదానం చేసింది. భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా. అనే శీర్షికతో నియమించబడింది. 1955లో ఆయన 'భాషా స్థితిపై ఆలోచనలు' అనే పుస్తకాన్ని ప్రచురించారు.1990 సంవత్సరంలో, ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' లభించింది. అన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ కొరగాని లింగస్వామి,బోయ రామచంద్రం, ఆరుట్ల నర్సింహా, బోదుల రామచంద్రం, పురు శంకర్, ఉదరి నరేష్, పురు నరేష్,బోదుల స్వామి, బోదుల శ్యామ్,బోదుల గణేష్,ఆరుట్ల రాజు,సాయి జీవన్, శశికిరణ్, విగ్నేష్,రాకేష్, వంశీ, మహిపాల్, బబ్లు ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాము,చింతల సాయిలు, పస్తం గంగ రాములు, ఉదరి నరసింహ, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



కొత్తపేట,/సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 14

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన తెలంగాణ మాల మాదిగల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ,తెలంగాణ స్టడీ ఫోరం రాష్ట్రఉపాధ్యక్షులు ,కంఠం సైదులు జయంతి వేడుకల్లో పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు చీర స్మరణీయమని బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకుని వారిని ఉన్నత స్థాయికి చేరే విధంగా రాజ్యాంగంలో రాశారు అని తెలిపారు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు కల్పించడంతోటే రాజకీయ నాయకులు రాజ్యాన్ని ఏలుతున్నారు ఈ రిజర్వేషన్లు లేకపోతే ఎదగలేక పోతుండే వారు, కుల మతాలకు అతీతంగా రిజర్వేషన్లు కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆయన స్మరించుకోవాల్సిందే అని కంఠం సైదులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేష్, శంకర్ చవాన్, కుమారస్వామి యాదవ్, రఘు, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఇంద్రకరణ్ గ్రామంలో ఘనంగా వేడుకలు.



సంగారెడ్డి జిల్లా 14, ఏప్రిల్ ( సామాజిక తెలంగాణ ).

కంది మండల ఇంద్రకరణ్ గ్రామంలో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ చంద్రి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. బాబా సాహెబ్ మనకు ఇచ్చిన ప్రధాన ఆయుధం 'విద్య' ఆయన స్వయంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొని, ప్రపంచం గర్వించే స్థాయికి ఎదిగారు. నేడు మనమంతా వివిధ హోదాలో ఇక్కడ ఉన్నామంటూ అది ఆయన రాసిన రాజ్యాంగం వల్ల, ఆయన కల్పించిన హక్కుల వల్లే అని అన్నారు. మన ఇంద్రకరణ్ గ్రామ ప్రతి బిడ్డ ఉన్నత చదువులు చదవాలి, అది మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు. ఆయన సంబంధం వర్గాల గొంతుకు మహిళలకు ఓటు హక్కు, కార్మికులకు పని గంటల తగ్గింపు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇలా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. కులమతాలకు అతీతంగా అందరూ సమాన గౌరవంతో బతకాలన్నదే ఆయన ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమీనాపూర్ లోఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




(సామాజిక తెలంగాణ)ఏప్రిల్ 14.

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేల్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. సంజీవ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అమీనాపూర్ మాదిగ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

-ఎర్ర యాకన్న



హైదర్ నగర్:- సామాజిక తెలంగాణ.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఐదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజంలోని ప్రజలందరికీ ఆకుల కల్పించిన ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



మందమర్రి ఏప్రిల్ 14 (సామాజిక తెలంగాణ):

మందమర్రి పట్టణంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగరేణి పాఠశాల ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం నిర్మించిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. నేటి యువత అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ భవనానికి 50 లక్షలు మంజూరు చేస్తానని మంచి భవనాన్ని కట్టిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరి వృద్ధాశ్రయంలో అంబేద్కర్ జయంతి సశీదర్భంగా భోజనాలు పండ్లు పంపిణీ చేసిన ఆకాంక్ష ఫౌండేషన్ చైర్మన్ సి హెచ్ వి రామారావు.

కూకట్ పల్లి:-సామాజిక తెలంగాణ.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు లు అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ సాయి నగర్ ప్రాంతంలోని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు, ప్రముఖ వ్యాపారవేత్త సాయికుమార్ ఆధ్వర్యంలో రాజేశ్వరి వృద్ధాశ్రయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటరానితనం, పేదరికం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాల కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. దేశంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులకు ఓటు హక్కు కల్పించాలని గుర్తు చేశారు.బాబా సాహెబ్ తన జ్ఞానాన్ని సిద్ధాంతాలకే పరిమితం చేయకుండా దేశ నిర్మాణంలో కార్యచరణగా మార్చారు రాజ్యాగం ద్వారా ఒక




బలమైన చట్టబద్ధమైన వ్యవస్థను మనకందించిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ గారి ఆశయ స్మరణలో 135 వ జయంతి శు భాకాంక్షలు తెలియ జేశారు అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్స్, బన్ను, అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న సామాజిక కార్యకర్త వెంకట్ రాఘవేంద్ర,హేమంత్ ,లక్ష్మీ లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటరెడ్డి, వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## దళితులే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలన్న అంబేద్కర్ కలలను నిజం చేద్దాం

**అంబేద్కర్ 135 వ జయంతి సభలో పలువురి వ్యాఖ్య**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరబంద రాజు**

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు**

నేరేడుచర్ల/ సూర్యాపేట జిల్లా/ సామాజిక తెలంగాణ న్యూస్/ ఏప్రిల్ 14

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ మహాశయుని 135వ జయంతి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం బహిరంగ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ.... ఎవరైతే సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉంటారో వారే దళితులని దళితులే రాజ్యాధికారాన్ని చేపట్టాలన్న అంబేద్కర్ మహాశయుని కలలను నిజం చేసేందుకు అందరూ కంకణ బద్ధులు కావాలని, అన్నారు

ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అంబేద్కర్ మహాశయుని పుణ్యమే అని ఆయన రాసిన ఆర్టికల్ 3 వల్ల నే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని




రిజర్వేషన్లు అనేది అంబేద్కర్ కల్పించినవేనని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించింది కూడా అంబేద్కర్ అనే విషయాన్ని అందరూ గుర్తించాలని రిజర్వేషన్ అనేది విద్య కొరకు ఉద్యోగుల కొరకు రాజకీయాల కొర కుఅయితే రాజకీయాలకు మాత్రమే పరిమితి ఉంటుందని విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లకు పరిమితి లేదని వారు అన్నారు సభకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీన రాపోల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు తాసిల్దార్ సురిగి సైదులు బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి ఎస్ కె హుస్సేన్ ఎస్ కే ఖలీల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర రావు జనసేన జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు పెరుమాళ్ల సతీష్ పల్లెపంగ నాగరాజు రామ్ సైదులు జింకల భాస్కర్ చిలక రాజు శ్రీను కొమ్రరాజు వెంకట్ బాల వెంకటేశ్వర్లు ఎస్పై రవీందర్ నాయక్ అవిరేండ్ల నాగేందర్ దిర్శంచర్ల సర్పంచ్ బుర్రి శ్రీనివాస్ అబ్రహం పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-సంఘం హై స్కూల్ 2000 -2001 బ్యాచ్ ఘనంగా గెట్ టుగెదర్ సిల్వర్ జూబ్లీ మీట్**

సామాజిక తెలంగాణ ఎల్బీనగర్ ఏప్రిల్ 14

వలిగొండ మండలం సంఘం హై స్కూల్ 2000-2001 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం చౌటుప్పల్ మండలం ఆందోల్ మైసమ్మ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ యొక్క స్కూల్ రోజులను గుర్తు తెచ్చుకున్నారు అట్లాగే తమ యొక్క క్లాస్ టీచర్స్ ని గుర్తు తెచ్చుకొని విద్యార్థి దశలో చేసిన అల్లర్లను మరియు చదువు విషయాలలో గురువులు చెప్పిన పాఠాలను నెమరు వేసుకున్నారు చిన్నప్పటి ఫ్రెండ్స్ ఇప్పుడు ఎవరెవరు ఎలాంటి స్టేజ్లో ఉన్నారో ఒక్కొక్కరుగా మాట్లాడుకుంటూ చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు విద్యార్థి విద్యార్థులు అందరూ కలిసి తమ యొక్క కెరియర్లో అనుభవించినటువంటి అనుభవాలను మరియు కష్టనష్టాలను ఎదుర్కొంటూ జీవితంలో ఎలా సెటిల్ అయ్యారు ఇంకా ఎవరెవరు జీవిత సెటిల్మెంట్ కి పునాదులు వేస్తున్నారు ఒక్కొక్కరుగా వచ్చి తమ యొక్క అనుభవాలను స్టేజిపై వివరించారు అట్లాగే ఇప్పుడు తమ యొక్క కుటుంబ సభ్యులు మరియు పిల్లలు కూడా ఎలాంటి దశలో మరియు లైఫ్ లో వారిని ఎలా సెటిల్మెంట్ కూడా చేయాలని ఆలోచన విధానంలో కూడా ఒకరికొకరు చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు చిన్నప్పుడు గురువులు చెప్పిన పాఠాలను గుర్తు చేసుకుంటూ ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఎలా కెరియర్లో సెటిల్













కావాలని ఒక అమ్మ నాన్నల గురువులే దైవంగా భావించి మమ్మల్ని ఇలాంటి స్టేజ్ కి తెచ్చారని గుర్తుతెచ్చుకొని 25 సంవత్సరాల తర్వాత ఇప్పుడు సంతోషంగా ఉన్నదని చెప్పుకొచ్చారు విద్యార్థి దశలో కాకుండా జీవితంలో తోటి ఫ్రెండ్స్ కి ఏమైనా ఆపద వచ్చినా గాని అందరూ కలిసికట్టుగా ఉండాలని ఏ విధమైన సహాయం చేయడానికి అయినా ఈ యొక్క పూర్వ విద్యార్థులు అందరూ సమానంగా ముందుకు రావాలని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఇదే బ్యాచ్కి చెందిన సంఘం సర్పంచ్ కొత్తగా ఎన్నుకోబడిన తాడూరి లింగస్వామి లలితను , మరియు శివారెడ్డి గూడెం కార్యదర్శి గూడూరి రజిత అట్లాగే ఈ యొక్క పూర్వ విద్యార్థి సమ్మేళనం ఘనంగా ఆర్గనైజ్ చేసి అందరినీ పేరుపేరునా పిలిచి సక్సెస్ చేసిన ప్రేమలతను అందరూ ఫ్రెండ్స్ కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు.

**-బిబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దోండి రమణ..**




ఆర్మూర్,ఏప్రిల్ 14 (సామాజిక తెలంగాణ):
ఆర్మూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించిన ఆర్మూర్ పట్టణ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండిరమణ అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం,స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయనకు నా వినమ్ర నివాళులు.భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశానిర్దేశం చేసి,అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ ఆయన చూపించిన మార్గం మనకు స్ఫూర్తి,ఆయన ఆలోచనలు మనకు మార్గదర్శకం.సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన కన్న కలలు భారతదేశాన్ని నిర్మించడం మనందరి బాధ్యత ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని మనం సంకల్పిద్దాం అని ఆయన అన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 14:(సామాజిక తెలంగాణ):-
మాడుగులపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇటికల జాన్ రెడ్డి, నాగరాజు, మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అంటరానితనం వంటి ఎన్నో అవమానాలు ఎదుర్కొని భవిష్యత్తులో నా జాతి బిడ్డలకు ఇలాంటి జరగవద్దని తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, మండల నాయకులు పల్నాటి రామిరెడ్డి, ఐతేగోని సైదులు, భూ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి, నల్లబోతు సైదులు, వెంకన్న, రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్14
దోమ మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని ఆయన మన అందరికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్లకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాకటి వెంకటయ్య, జంగయ్య, వార్డు సభ్యులు చాకలి వెంకటేష్, బోయినీ వెంకటేష్, దుద్యాల మల్లేష్ యాదవ్, బోయిని బిచ్చప్ప, బెస్త లక్ష్మణ్, ఈరారం వెంకటయ్య, జాకారం నారాయణ, కర్ణం వసంత్, జావేద్, షబ్బీర్, గొల్ల రమేష్, శివ, చాకలి ఆంజనేయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షులుగా వజ్జే వీరయ్య**
**ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు**
**,కోశాధికారిగా తల్లాడ చందన్**





సూర్యాపేట ప్రతినిధి : ఏప్రిల్ 14, (సామాజిక తెలంగాణ)
సూర్యాపేట జిల్లా కేంద్ర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.పలువురు మీడియా ప్రతినిధుల సమక్షంలో మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు,మెజారిటీ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్,బుక్క రాంబాబు,ఊటుకూరి రవీందర్, గుణగంటి సురేష్ లు వెల్లడించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వజ్జే వీరయ్య(మన తెలంగాణ)ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు(10 టివి),కోశాధికారిగా తల్లాడ చందన్(జె న్యూస్ ఎడిటర్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి కమిటీని బుధవారం ప్రకటించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు మిక్కిలినేని శ్రీనివాస్ రావు,షేక్ జహంగీర్,చల్లా చంద్రశేఖర్, రాపర్తి మహేష్,చెవగాని నరేందర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,**
**ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య.**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 14.
దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లింగోజిగూడెం హైవే వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, సంఘసంస్కర్త, న్యాయవాది మరియు ఆర్థికవేత్త, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన మహా నాయకుడు. రాజ్యాంగంలో వీరి అభ్యున్నతి కోసం అనేక అవకాశాలను కల్పించిన మహా నాయకుడు అని అన్నారు. భారతదేశానికి మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన మహా మేధావి మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్, లింగోజిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నె శివారెడ్డి , ఉపాధ్యక్షులు ఎర్రగోని నవీన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బోసి హరిబాబు, కార్యదర్శి తీగల రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనుమాస్పేట లింగస్వామి, మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి గారు ఎర్రగోని లింగస్వామి, శివమహాదేవ దేవాలయ చైర్మన్ బండమీది ఎల్లయ్య గారు, ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, ఊదరి అంజయ్య, బాతరాజు యాదయ్య, బోసి శంకర్, ఊదరి క్రాంతి, బాతరాజు రాజశేఖర్, ముత్యాలు సునీల్, బాతరాజు రాజశేఖర్, బద్రి సాయిరాం, బాతరాజు యాదగిరి, ముత్యాల సునీల్, ముత్యాల కిరణ్, పిల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళి



కొత్తపేట/ సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 14
అంబేద్కర్ జయంతి సందర్భంగ ముఖ్య అతిధులుగా పాల్గొని అంబేద్కర్ కి నివాళులు అర్పించిన మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన గారి లక్ష్మా రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగ అంబేద్కర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల వద్ద మరియు చెరుకుతోట కాలనీ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల తో నివాళులు అర్పించిన మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన లక్ష్మా రెడ్డి మరియు హైదరాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్ రంగా రెడ్డి జిల్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ శివ ప్రసాద్ గారు, సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు శంకర్ యాదవ్ సీనియర్ నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, గుల్షన్,సురేష్ రెడ్డి, తంద్ర భాస్కర్, ఎన్ ఎస్ యు ఐ రంజిత్, కిషోర్, యూనస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్యాణ్, నాగరాజు, చిన్న, అఫ్జల్, కరీం, షాడో నరేష్ మరియు మహిళా అధ్యక్షురాలు అరుణ, రవళి,సంగీత, శైలజ,తదితరులు పాల్గొన్నారు..

## "ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలులి



త్రిపురారం సామాజిక తెలంగాణ ఏప్రిల్ 14న
నల్గొండ జిల్లా త త్రిపురారం మండల కేంద్రంలో స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు , అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, కార్మిక హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు అంబేద్కర్ గారిని దేశంలో అన్ని మతాలు తెగలు దళితులు గిరిజనులు వెనుకబడిన కులాలు వర్గాల సమన్యాయం చేయడం కొరకు భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మల పల్లి వెంకటరెడ్డి ఉపాధ్యాయులు వెంకట్ మహేష్ నాగరాజు ఇంద్రారెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం- కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్




ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
సనత్ నగర్ డివిజన్ నెహ్రూ పార్కు ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర నేత్రాలయ అధినేత డాక్టర్ రవీందర్ గౌడ్ ఆయన రచించిన రాజ్యాంగం దేశానికే వన్నెతెచ్చిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని న్యాయశాఖ మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలు ఆణిముత్యాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆర్బీ నరేష్, కమల్ రాజ్, రవికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళు లర్పించిన కంజర్ల సదానంద యాదవ్



ఏప్రిల్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
సనత్ నగర్ డివిజన్ నెహ్రూ పార్క్ ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళు లర్పించారు కాంగ్రెస్ సీనియర్ నేత కంజర్ల సదానంద యాదవ్ ప్రపంచ దేశాల సైతం తన వైపు చూసేలా భారత రాజ్యాంగాన్ని రచించిన ఆణిముత్యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఆయన ఆశయ సాధకుడని తెలిపారు

## రాక్షసునిగా మారిన కిరాతక అలంపూర్ మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ యాదవ్

**- జై భీమ్ సినిమాల తలపిస్తున్న చిన్నారుల ఆవేదన**



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 14 :** అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తా దగ్గర ఉన్నటువంటి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులపై ప్రిన్సిపల్ కర్రతో కొట్టిన దెబ్బలు చూస్తుంటే జై భీమ్ సినిమాలా తలపిస్తున్నాయి.విషయం తెలుసుకున్న సామాజిక తెలంగాణ దినపత్రిక విలేకరులు తిరుమలేష్,పరశురామ్ అలంపూర్ చౌరస్తా పాఠశాల దగ్గరకు చేరుకొని ప్రిన్సిపాల్ ను వివరణ అడుగుటకై పాఠశాల దగ్గరకు చేరుకున్న సమయంలో నేను పాఠశాల దగ్గర లేను కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నానని,జరిగిన సంఘటనపై విద్యార్థులపై దాడి చేయడం తప్పే అని, మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని ఫోన్ లో సమాచారం ఇచ్చారు.ఏది ఏమైనప్పటికీ అకారణంగా విద్యార్థులపై ఒక రౌడీ మాదిరిగా కొట్టడం సరైనది కాదని జర్నలిస్టు తిరుమలేష్ అన్నారు.ఈ సంఘటనపై ప్రిన్సిపల్ ను జిల్లా కలెక్టర్,జిల్లా గురుకుల ఆర్ సి ఓ,డీఈవో స్పందించి ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని కోరారు.

## బైసాకి వేడుకలలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

**-మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**ఏప్రిల్ 14 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)** బైసాకి అనేది సిక్కులు ఎంతో గొప్పగా జరుపుకునే పండుగ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం అమీర్ పేట లోని ఖఖ రోడ్ లో గల మున్సిపల్ గ్రౌండ్ లో అమీర్ పేట గురుద్వార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైసాకి వేడుకలలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సిక్కు మతంలో ఖల్సా పంత్ స్థాపనకు గుర్తుగా, ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకునే గొప్ప పండుగ అన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ వేడుకలకు నగరంలో ని వివిధ ప్రాంతాలకు చెందిన సిక్కు సోదర సోదరీమణులు హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, టిల్లు బాయ్, గుడిగే శ్రీనివాస్ యాదవ్, కట్టా బలరాం, సుమిత్ సింగ్, శివ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**శివ్వంపేట/సామాజిక తెలంగాణ** శివంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని శివ్వంపేట మండల కేంద్రంలోని సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ రమాదేవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొడకంచి గణేష్ గౌడ్, రెడ్డిపల్లి స్వరూప అశోక్, కిషన్, మరియు వైద్య సిబ్బంది ఆశ వర్కర్ వడ్ల లక్ష్మి, ఆశ వర్కర్ అనూష, అంగన్వాడి టీచర్ నవీన, పెద్దకోలా రాములు,కాముని నగేష్, పత్రాల త్రినేష్ గౌడ్, వజ్జ హరి,రుస్తుంపేట సాయి, ప్రశాంత్,సోంసాని రేవంత్, మంగళి ప్రసాద్,కుంట గోని,జోగిని నవీన్, మదుం అలీ,నర్సింలు, చింత కింది పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ” ఒలంపియాడ్ స్కూల్” గా నలంద హై స్కూల్




**ఆర్మూర్,ఏప్రిల్ 14 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల నలంద హై స్కూల్ విద్యార్థులకు మంగళవారం హైదరాబాదులో భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో ఈ- అభ్యస్ అకాడమీ ఐఐటి, ఒలంపియాడ్ హైదరాబాద్ వారు ఈ సంవత్సరానికి (2025-2026)12వ. అభ్యాసోత్సవం అవార్డు ఫంక్షన్ నిర్వహించారు.ఈ అవార్డు ఫంక్షన్ లో ఈ విద్యా సంవత్సరం” ఈ-అభ్యసు”.వారు నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి కాంపిటేటివ్ పరీక్షల్లో నలంద విద్యార్థులు సాధించిన రాష్ట్రస్థాయి కాంపిటీటివ్ ర్యాంకర్లను వారు అతిరథ మహారతుల సమక్షంలో విద్యార్థులకు ప్రశంస పత్రాలు,మెడల్స్ తో సత్కరించారు.అలాగే నలంద స్కూల్ ను నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ ఒలంపియాడ్ స్కూల్ గా ఎంపిక చేశారు.ఉత్తమ ప్రిన్సిపాల్ గా నలంద సాగర్ ని ఈ అభ్యాస్ వారు సత్కరించారు.ఈ సందర్భంగా నలంద యాజమాన్యం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అకాడమిక్స్,ఒలంపియాడ్, ఐఐటి తరగతులను నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ- అభ్యసు వారు నిర్వహించే ప్రతి రాష్ట్రస్థాయి కాంపిటీటివ్ పరీక్షల్లో మా విద్యార్థులు ర్యాంకులు సాధిస్తూనే ఉన్నారు.దానికి నిదర్శనమే మొన్న వచ్చినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలు చక్కటి నిదర్శనం అని అన్నారు.ఇంతటి ప్రతిష్టాత్మకంగా ఐఐటి, ఒలంపియాడ్,అకాడమిక్స్ ను అందిస్తున్న ఈ -అభ్యాస్. సీఈవో-శ్రీ.పణి పవన్ కి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మణికంఠ కి నలంద యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు రాష్ట్రస్థాయి కాంపిటీటివ్ పరీక్షల్లో ర్యాంకులు అకాడమిక్ అచీవర్స్ తీర్చి దిద్దిన ఐఐటి ఒలంపియాడ్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు సాకీర్,నిఖిల,శ్వేత, శారద,స్వప్న లనునలంద యాజమాన్యం ప్రశంసించారు.

## అభిమానం చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్

**- తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ వైస్ ప్రెసిడెంట్ మాడిశెట్టి నవీన్ కుమార్ ని ఖైరతాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న పట్టు వస్రంతో సన్మానించిన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు**



**సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి** జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ నవీన్ అన్న మీద ప్రేమ అభిమానంతో వారికి ఫోన్ చేసి ఖైరతాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న పట్టు వస్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందించిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ వికలాంగుడు ఓదెల నరేష్ గొప్ప కవి 2011 నుండి అనేక కవితలు రాస్తు కరీంనగర్ జిల్లాకే గర్వకారణం అని ప్రజలు కోరారు ఇప్పుడు వికలాంగుడు నరేష్ కి ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కొన్ని కారణాల వాళ్ళ చాలా కష్టాలు వచ్చాయి అని వైస్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ కు తెలుపగ అతను సానుకూలంగా స్పందించి త్వరలోనే వికలాంగుడు నరేష్ కష్టాలు తీరుస్తాను అని మాట ఇచ్చారు వికలాంగుడు ఓదెల నరేష్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం వైస్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు నరేష్ తెలిపారు

## ఘనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి మునుగోడు ని యోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ బడుగు లక్ష్మయ్య**



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 14** చౌటుప్పల మండల కేంద్రంలో స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 135వ జయంతి సందర్భముగా, వలిగొండ రోడ్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహమునకు తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ బడుగు లక్ష్మయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరము బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించినారు. భారత రాజ్యాంగ నిర్మాతగా కీర్తించబడడం జరిగింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల దళిత వర్గాల మైనార్టీ వర్గాల అభ్యున్నతి కొరకు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల అమలు, దళిత వర్గాలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్నటువంటి నిర్ణయం హర్షనీయం. వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. రాబోవు చట్టసభలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ కులాలకు రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తూ, మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాల యాదవ్ మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి జిల్లా నాయకు డు యాట వెంకటేశం మండల కార్యనిర్వా కార్యదర్శి తడక కోటేష్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గోశిక పాండు, యువత అధ్యక్షులు బోదుల గణేష్ మున్సిపల్ కమిటీ నాయకులు అంతటి కిష్టయ్య, బోదుల దీపక్, బోదుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లంపల్లి గ్రామం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






**సామజిక తెలంగాణ ప్రతినిధి రాజు ఏప్రిల్ 14** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో గ్రామ సర్పంచ్, పంచాయతీ సభ్యులు,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,వి వో ఏ లు ఆశవర్కర్,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నీలం జెండాలు, తోరణాలతో గ్రామాన్ని అలంకరించారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన రచించిన రాజ్యాంగం, దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఉమ్మడి మెదక్ జిల్లా డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పటేల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో నడిచి సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి ,ఉమ్మడి మెదక్ జిల్లా డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ సిదన్న పటేల్, గ్రామ సర్పంచ్ రాధిక యేసయ్య,ఉప సర్పంచ్ కల్పన రమేష్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనయ్య, యాదయ వార్డ్ సభ్యులు జి శ్రీను, గోపాల్, అజీమ్,శామ్, వివిధ పార్టీల నాయకులు, బాసంతి, కృష్ణ, రాజు వై గోపాల్,అంజిరెడ్డి, జైపాల్ ఎం శామ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం.చిరస్మరణీయం

**- రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,**



**శంషాబాద్ సామాజిక తెలంగాణ :** అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం, చిరస్మరణీయమని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ... అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను వెలుగులోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం పైనే మన దేశం సుఖశాంతులతో జీవనం గడుపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, జయసింహా, మల్లేష్, రాజేందర్, రమేష్, పరంధాములు, చరణ్, హనుమంతు, పవిత్ర సాగర్, తదితరులు పాల్గొన్నారు

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com